


# చదువుతోనే ఉజ్వల భవిత

**ఉన్నత లక్ష్యంగా చదవాలి**

**పరిశుభ్రతతోనే ఆరోగ్యం**

**కలెక్టర్ విజయేందిర బోయి**

మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి : విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్య సాధనకు కష్టపడి చదవాలని కలెక్టర్ ..మిగతా 2లో

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

ఆదివారం | 26 | అక్టోబర్ | 2025 | పేజీలు: 08


గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా హుజూర్ నగర్‌లో మెగా జాబ్ మేళాను నిర్వహించి నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తాము తలపెట్టిన జాబ్ మేళా విజయవంతమైనందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని భావించామని, అందుకే హుజూర్ నగర్ లాంటి గ్రామీణ ప్రాంతంలో ఈ జాబ్ మేళాను నిర్వహించినట్లు చెప్పారు.



# మెగా జాబ్ మేళా... చారిత్రాత్మకం

## గ్రామీణ యువతకు ఉపాధి

**275 కంపెనీలు.. 40 వేల ఉద్యోగాలు**

**దేశంలోనే అతిపెద్ద మెగా జాబ్ మేళా**

**నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**



హుజూర్ నగర్, అక్షిత ప్రతినిధి : గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా హుజూర్ నగర్‌లో మెగా జాబ్ మేళాను నిర్వహించినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తాము తలపెట్టిన జాబ్ మేళా విజయవంతమైనందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని భావించామని, అందుకే హుజూర్ నగర్ లాంటి గ్రామీణ ప్రాంతంలో ఈ జాబ్ మేళాను నిర్వహించినట్లు చెప్పారు. శనివారం ఆయన ..మిగతా 2లో



## ఆధ్యాత్మికత ఉట్టి పడాలి

**కన్నుల పండుగలా కార్తీక దీపోత్సవం**

**ప్రతి దేవాలయం దీపాలతో అలంకరించాలి**

**ఎండోమెంటు అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం**





వరంగల్, అక్షిత బ్యూరో: కార్తీక దీపోత్సవం వేళ... ఆధ్యాత్మికత ఉట్టి పడాలి. కార్తీక దీపోత్సవాన్ని కన్నుల పండగలా నిర్వహించాలని రాష్ట్రంలోని ప్రతి దేవాలయం దీపాలతో అలంకరించాలని ఎండోమెంటు ఉన్నతాధికారులను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. ఈ సంవత్సరం కార్తీక దీపోత్సవం ఈనెల 22 నుండి నవంబర్ 19 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో ఎండోమెంటు ఉన్నతాధికారులు శైలజ రామయ్యర్, హరీష్, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంటు కమీషనర్లు, ఈవోలతో శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల ..మిగతా 2లో




## వంద శాతం పిల్లలకు పఠన సామర్థ్యం ఉండాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలు**

**ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం/అక్షిత బ్యూరో : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వంద శాతం పఠన సామర్థ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో అక్టోబర్ 27 (సోమవారం) నుంచి ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే ..మిగతా 2లో



## బిల్లులకు అడ్డంకులు లేవు

**దశల వారీగా ఇళ్ల బిల్లులు**

**ఇందిరమ్మ లబ్ధిదారులతో ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి, అక్షిత ప్రతినిధి : ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఎలాంటి ఆటంకం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు మంజూరు అవుతున్నాయని లబ్ధిదారులు ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సూచించారు. శనివారం పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన గొల్ల శ్యామలమ్మ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను ఆయన పరిశీలించారు.తనకు మొదటి విడత బిల్లు లక్ష రూపాయలు అందిందని రెండో విడత మరో రెండు మూడు రోజుల్లో అందరూ ఉన్నట్టు అధికారులు చెప్పారని శ్యామలమ్మ ఎమ్మెల్యేకి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటిని నిర్మించుకునేందుకు ఎదురుచూస్తున్న ..మిగతా 2లో

## చదువుతోనే ఉజ్వల భవిత



**మొదటి పేజీ తరువాయి...**

విజయేందిర బోయి అన్నారు. శనివారం హన్వాడ మండలంలో కెజిబివిని, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రను, ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. హన్వాడ మండల కేంద్రంలో కెజిబివిని తనిఖీ చేశారు. ఆరవ తరగతి విద్యార్థులతో విద్యా బోధన, భోజనం నాణ్యత, ఇతర సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలో చెత్తాచెదారం గమనించి తరగతి గదిని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఉదయం అల్పాహారం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులు, చుట్టుపక్కల పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకోవాలని, పరిసరాలు శుభ్రంగా లేకపోతే పిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని ఉపాధ్యాయులను  ఆమె ఆదేశించారు.తర్వాత ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. బయట ఆడుకుంటున్న విద్యార్థుల చేతి గోళ్ళు గమనించి పెరిగిన వెంటనే తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కలెక్టర్  వారికి వివరించారు పదవ తరగతి చదువుతున్న తరగతి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు ప్రతి సబ్జెక్టుపై అవగాహన కలిగి ఉండాలని,  గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం సబ్జెక్టులపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ  సంవత్సరం వార్షిక పరీక్షల్లో  100% ఉత్తీర్ణత  సాధించాలని అన్నారు. ఏ  సబ్జెక్ట్ లో నైనా సందేహాలు ఉంటే సంబంధిత ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలని సూచించారు.. ఉపాధ్యాయులతో బోధనాభ్యాసనపై చర్చించి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పిహెచ్ సిలో ప్రతిరోజు ఓపి నమోదు గురించి అడుగగా, 100 నుంచి 150 వరకు ఉంటుందని వైద్య సిబ్బంది తెలిపారు. ఆసుపత్రిలో లేబర్ రూంను, ల్యాబ్ టెక్నీషియన్, ఐపి వార్డ్ , ఫార్మసీ సందర్శించి పరిశీలించారు. అక్కడున్న సిబ్బంది మాట్లాడుతూ మాకు  టాయిలెట్స్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు  . పిహెచ్ సిలో ప్రసవాలు గురించి తెలుసుకున్నారు ఆసుపత్రిలో మందులు కొరత లేదని కలెక్టర్ కు సిబ్బంది తెలిపారు.కలెక్టర్ వెంట మండల అధికారులు ఉన్నారు.

## వంద శాతం పిల్లలకు పఠన సామర్థ్యం ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...**

కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి కార్యక్రమ అమలుపై  దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవ్రీ చైల్డ్ రీడ్స్  అనే కార్యక్రమాన్ని అక్టోబర్ 27 సోమవారం నుంచి ప్రారంభిస్తున్నామని పాఠశాల సమయాల్లో మాత్రమే ఈ కార్యక్రమం అమలు చేసేలా డిజైన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి రోజు గంట సమయం ప్రాథమిక పాఠశాలల్లోని  విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు.ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు గంట సేపు ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. ప్రతి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు.ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ఈ కార్యక్రమం డిజైన్ చేశామని అన్నారు. ప్రతి ఆంగ్ల అక్షరం ఎటువంటి సౌండ్ చేస్తుంది అనేది విద్యార్థులకు తెలిసేలా ఉపాధ్యాయుల బోధన ఉండాలని అన్నారు.  చిన్న, చిన్న పదాలతో ఫోనోటిక్ సౌండ్ నేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అక్షరం ఏం సౌండ్ చేస్తుంది అనే అంశం పిల్లలకు స్పష్టంగా ఉపాధ్యాయులు నేర్పించాలని అన్నారు. సులువైన పదాలతో ప్రారంభించి సరళంగా ఆంగ్లం చదివే సామర్థ్యం వచ్చేలా మెటీరియల్ తయారు చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు టీచర్ ఆక్టివిటీ స్టూడెంట్ ఆక్టివిటీ ఒక స్టోరీ చెబుతూ పిల్లలను ఇంట్రాక్ట్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని అన్నారు.  మెటీరియల్ లో ప్రతిరోజు మనం పిల్లలకు నేర్పే పదాలను ఉపయోగిస్తూ వివిధ స్టోరీలను అందించామని పదాలు నేర్పిన తర్వాత మెల్లగా పిల్లలతో ఆ స్టోరీలు చదివించాలని అన్నారు. పిల్లలకు పదాలు చదవడం నేర్పే సమయంలో ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియజేయాలని అన్నారు.  ఈ వీడియో సమావేశంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సిహెచ్ రామకృష్ణ సిఎంఓ ప్రవీణ్ ఆర్ఎంఓ ప్రభాకర్ రెడ్డి మండల విద్యా శాఖ అధికారులు,ప్రధానోపాధ్యాయులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత ఉట్టి పడాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఈవోలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్తీక మాసం హిందూ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైనదని గుర్తు చేశారు. ఈ కార్తీక మాసంలో దీపాలను వెలిగించడం చాలా శుభప్రదంగా ఉంటుందని అన్నారు. సామూహిక కార్తీక దీపోత్సవం అంటే అందరూ కలిసి దేవాలయ ప్రాంగణములో దీపాలను వెలిగించి భక్తి భావంతో పూజలు చేయాలని గుర్తు చేశారు. గతంలో నిర్వహించినట్లుగా ఈ సంవత్సరం కూడా సామూహిక కార్తీక దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించుటకు దేవాదాయ శాఖ చేసే ఏర్పాట్లను మంత్రికి అధికారులు వివరించారు. ప్రతిరోజు సామూహిక కార్తీక దీపోత్సవం సాయంత్రం 6.00 గంటల నుండి జరపాల్సి ఉంటుందని... ఈ కార్యక్రమంలో పాల్గొనే  భక్తులకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనెతో పాటుగా పసుపు కుంకుమ తాంబూలాలను మహిళా భక్తులకు అందచేస్తున్నట్టు వివరించారు.

కార్తీక సోమవారం నాడు సామూహిక కార్తీక దీపోత్సవంలో పాల్గొనే భక్తులకు పైన పేర్కొన్న వస్తువులతో పాటు కుంకుమ, పసుపు, ఆకులు, వక్కలు, ఏదైనా పండు, కనుము ప్రధాన దేవాలయలలో భక్తులకు ఇస్తున్నట్టు తెలిపారు. సామూహిక కార్తీక దీపోత్సవంలో భక్తులు దీపాలు ఒదలటానికి అవసరమైనచోట తాత్కాలిక వాటర్ పాండ్స్ కూడా ఏర్పాటు



చేస్తున్నట్టు వివరించారు. నదీ పరివాహక ప్రాంతాలలోని దేవాలయాలలో నది హారతి నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం సామూహిక కార్తీక దీపోత్సవంలో భాగంగా భక్తుల కొరకై బ్రహ్మశ్రీ నాగఫణిశర్మ, సామవేదం షణ్ముఖ శర్మ చే ప్రముఖ దేవాలయములలో ప్రవచనాలతో పాటుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నివేదించారు. కాగా, ఎక్కడైతే ఎక్కువ సంఖ్యలో భక్తులు వస్తారో... అక్కడ స్థానికంగా రెవెన్యూ, పోలీసు, ట్రాఫిక్ విభాగాల సాయంతో చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. మహిళలు, ఇతర భక్తులకు మంచి నీటి వసతి నిర్వహించాలన్నారు. శానిటేషన్ వర్కర్స్ సేవలు వినియోగించుకోని ఆలయ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరం బాగా చేశారని మంత్రి ఎండోమెంటు శాఖ ఉన్నతాధికారులు, ఈవోలకు కితాబు ఇచ్చారు. అయితే, చిన్న చిన్న ఇబ్బందులు జరిగాయని, ఈసారి అవి జరగకుండా చూసుకోవాలన్నారు. గత అనుభవాల ఆధారంగా ముందుకు వెళ్ళాలన్నారు. ఈ దఫా  కుంకుమ అర్చన కార్యక్రమం మంచిగా నిర్వహించాలన్నారు. మహిళలకు ఇదొక సెంటిమెంటుంగా ఉంటుందని మంత్రి వివరించారు.  అందుకే పసుపు, కుంకుమ నిర్వహణ ప్రతి టెంపుల్‌లో నిర్వహించాలన్నారు.  ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు కూడా ఏదో ఒక రోజు పాల్గొనే విధంగా ఆదేశాలు ఇవ్వాలని మంత్రి ఎండోమెంటు అధికారులను ఆదేశించారు. గత%శీ% కంటే  ఇంకా చాలా ఘనంగా చేయాలని సూచించారు. వయనాలు ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వర్తించాలని సూచించారు. స్లోకాలను చిన్న చిన్న బుక్ లెట్ గా చేసి భక్తులకు ఇవ్వాలని సూచించారు. దేవుడి ముందు కూర్చొని చదవడం... లేదా దైవచింతన చేసేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. ఏర్పాట్లపై ఈవోల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏవైనా ఇబ్బంది ఉంటే... తమను సంప్రదించాలని మంత్రి సూచించారు. ఏర్పాట్ల సంబంధించిన అంశంలో జోగులాంబ టెంపుల్ ఈవో దీప్తి చేసిన చర్యలకు మంత్రి ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ హరీష్, అడిషనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, సూపరిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా... చారిత్రాత్మకం

**మొదటి పేజీ తరువాయి...**

సూర్యాపేట జిల్లా, హుజూర్ నగర్ లోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ హుజూర్నగర్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా ఇప్పటివరకు ఎక్కడ నిర్వహించలేదని, తెలంగాణలోనే ఇది అతి పెద్ద జాబ్ మేళా అని అన్నారు. దీనివల్ల హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలు,ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగులకు ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని, కంపెనీలు అక్కడికక్కడే ఉద్యోగాలలో  నియమిస్తూ ఆఫర్ లెటర్లు కూడా ఇచ్చాయని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే మూడు అంశాలపై తెలంగాణ వచ్చిందని, దానిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, అందులో భాగంగా ఇప్పటివరకు ప్రభుత్వ రంగంలో 75 వేల ఉద్యోగాలు కల్పించామని, ప్రైవేట్ సెక్టార్లో సైతం పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇచ్చేందుకు ఈ జాబ్ మేలాను చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్



తేజస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించే మెగా జాబ్ మేళాలో సుమారు 275 కంపెనీలు పాల్గొని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని, ముఖ్యంగా డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్  ఆఫ్ తెలంగాణ, సింగరేణి కాలరీస్ సహకారంతో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేశామని, ఐటి, సర్వీస్ సెక్టార్, మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్, ఫార్మా, సిమెంట్ తదితర కంపెనీలన్నీ హుజూర్నగర్ కు వచ్చి గ్రామీణ నిరుద్యోగ యువతకు  ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. శుక్రవారం నాటికి జాబ్ మేళాకు 40 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని రెండు రోజులపాటు జాబ్ మేళా నిర్వహించాలని రాష్ట్ర  నీటిపారుదల శాఖ మంత్రి నిర్ణయం మేరకు నిర్ణయించడం జరిగిందని అందుకు తగ్గట్టుగానే అభ్యర్థులకు భోజన ,వసతి సౌకర్యాలు కల్పించామని చెప్పారు. అభ్యర్థులందరూ ప్రశాంతంగా జాబ్ మేళాలో పాల్గొని  ఉద్యోగాలు పొందాలని అన్నారు.డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్  ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి,సింగరేణి కాలరీస్ సంస్థ హెచ్ఆర్ మేనేజర్ చంద్ర మాట్లాడారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సూర్యాపేట, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఎస్పీలు, అదనపు కలెక్టర్ సీతారామరావు, ఇతర అధికారులు,ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

ఈ సందర్భంగా మంత్రి ఆయా కంపెనీల ద్వారా ఉద్యోగాలు పొందిన నిరుద్యోగులకు జాబ్ ఆఫర్ లెటర్ లను అందజేశారు.

# బిల్లులకు అడ్డంకులు లేవు

**మొదటి పేజీ తరువాయి...**

మాకు పదేళ్లుగా సహకారం కాలేదని నేడు ఇందిరమ్మ రాజ్యంలో మాలాంటి వారికి ఐదు లక్షల రూపాయలతో ఇల్లు నిర్మించి ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నట్టు ఆమె వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని విడతలవారీగా 5 లక్షల రూపాయలు మీ అకౌంట్లోనే జమవుతాయని దళారులను  నమ్మి మోసపోకూడదని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్, బాలరాజు,  మల్లేష్ , నరసింహ, యాదగిరి,  సురేందర్ గౌడ్, వేణు గౌడ్ ,మన్యం, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



అక్షిత
People's voice
AKSHITHA NATIONAL DAILY



# ఉత్తర భారతీయుల సాంప్రదాయాలను గౌరవించాలి...

**పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**ఛట్ పూజ సందర్భంగా 50 వేల మంది ఉత్తర భారతీయులకు 10 లారీల చెరుకు పంపిణీ**





**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** ఉత్తర భారతీయుల పొరుగు రాష్ట్రాల సాంస్కృతి, సంప్రదాయాలను మనందరం గౌరవించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఉత్తర భారతీయులు ప్రతి ఏటా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజ పురస్కరించుకొని శనివారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని తన నివాసంలో నియోజకవర్గ పరిధిలోని పటాన్‌చెరు, ఇస్నాపూర్,పాశమైలారం, బొల్లారం, రామచంద్రా పురం, అమీన్‌పూర్,గుమ్మడిదల,బొంత పల్లి, ఖాజీపల్లి,తదితర ప్రాంతాలలో నివసిస్తున్న 50 వేల మంది ఉత్తర భారతీయులకు 10 లారీల చెరుకును సొంత నిధులతో కొనుగోలు చేసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఉపాధి కోసం పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ పరిశ్రమలలో పనిచేస్తూ స్థానికంగా నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరి సంక్షేమం,ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో సైతం తగు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలుగా పటాన్‌చెరు సాకి చెరువు కట్ట పైన ఛట్ పూజ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. త్వరలో సాకి చెరువు కట్ట పైన సూర్య దేవాలయం, ఫంక్షన్ హాల్ నిర్మించబోతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, చందోల్ మాజీ ఎమ్మెల్యే మనోజ్ కుమార్ సింగ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి,ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ప్రతినిధులు,మహిళలు పాల్గొన్నారు.

# నూతన మున్సిపాలిటీలకు మహర్దశ...

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పోచారం వార్డ్ కార్యాలయ పరిధిలో రూ.60 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన**



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనమైన పూరపాలక వార్డుల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం వార్డ్ కార్యాలయ పరిధిలో గల సాయి దర్శన్ కాలనీలో రూ. 60 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఉదయం ఎమ్మెల్యే శంకు స్థాపన చేశారు. అనంతరం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని మహదేవునిపురం కాలనీలో యూజీడి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూరపాలక వార్డు కార్యాలయ పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు, యూజీడీలు,పార్కులు వీధి దీపాల ఏర్పాటుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్లు మధుసూదన్ రెడ్డి,అజయ్ రెడ్డి,ముత్తంగి పిఎసిఎస్ చైర్మన్ బిక్షపతి,సీనియర్ నాయకులు బిక్షపతి,రామచందర్,రాజన్ సింగ్,రామచంద్రారెడ్డి,బండి శంకర్,అంతి రెడ్డి,జంగారెడ్డి, నారాయణరెడ్డి,నర్సింలు,శివా రెడ్డి,డిఈ సత్యనారాయణ,ఏఈ మౌనిక,కాలనీల అధ్యక్షులు శంకర్ గౌడ్,వెంకట్రావు,సోమశేఖర్, రాజేందర్ సింగ్,హరి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# దయనీయ స్థితిలో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి






**వరంగల్,అక్షిత బ్యూరో:** అత్యంత దారుణంగా దాపురించింది వరంగల్ ఎంజీఎం దావకాన పరిస్థితి డాక్టర్లు వైద్య సిబ్బంది వస్తే రండి లేకపోతే లేదు మేము ప్రభుత్వ ఉద్యోగులము సేవలు చేసినా చేయకపోయినా మాకు నెలకు జీతాలు వస్తాయి అనే విధంగా వ్యవహరిస్తున్నారు ఎంజిఎం సిబ్బంది పర్యవేక్షణ లోపం వైద్య ఉన్నతాధికారుల నిర్లిప్తత వెరసి ఈ రకంగా తయారైంది ఎంజీఎం దావకాన పరిస్థితి.

ఒకే బెడ్ లో ఇద్దరు పేషెంట్లు ఉండటమే కాకుండా ఒకే సిలిండర్ ఇద్దరిద్దరికీ ఒకేసారి ఉపయోగించడం జరుగుతుంది. ఇద్దరి చిన్నారులకు ఆక్సిజన్ సిలిండర్ తో తరలిస్తున్నటువంటి కుటుంబ సభ్యులు. పేషెంట్లను తరలించేందుకు పేషంట్ కేర్, దాయమ్మ వారు లేకపోవడంతో పిల్లల పరిస్థితి విషమంగా ఉండడంవల్ల తమ తల్లిదండ్రులే సిలిండర్ను తీసుకొని వైద్య పరీక్షలకు వెళ్తున్న వైనం. రాష్ట్ర మంత్రులు శాసనసభ్యులు ఉన్నతాధికారులు వీటిపైన వెంటనే చర్యలు తీసుకొని డ్యూటీలో ఉండి సేవలకు దూరంగా ఉన్న ఉద్యోగుల పట్ల క్రమశిక్షణ చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతంగా పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసి పేద రోగులకు సేవలు అందించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

# ఐడియాథాన్ ఫైనల్స్ లో పాల్గొంటున్న గీతం జట్లు





**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** హైదరాబాదులోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ హెచ్)లో నిర్వహిస్తున్న యూత్ స్పీక్:ఐడియాథాన్ 2025 ఫైనల్స్ లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదుకు చెందిన 13 జట్లు పాల్గొంటున్నాయి. ఏఐఈఎస్ఈసీ (ఆచరణాత్మక అనుభవాల ద్వారా యువత తమ నాయకత్వ సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకో వడానికి ఒక ప్రపంచ వేదిక)సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం,జీ-ఎలక్ట్రా ప్రాథమిక ఎంపికను విజయవంతంగా పూర్తిచేశాయి. యువ ఆవిష్కర్తలకు ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (ఎస్డీజీస్) పరిష్కరించే కార్యాచరణ పరిష్కారాలను ప్రతిపాదించడానికి దీనిని సంకల్పించారు. ఐఐటీహెచ్ లో జరిగే ఫైనల్స్ లో హ్యాకథాన్, నిపుణుల కార్యశాల,ప్యానెల్ చర్చలు, విలువైన నెట్ వర్కింగ్ అవకాశాలు ఉంటాయి. విద్యార్థులు పరిశ్రమకు సంబంధించిన అనుభవాన్ని పొందడానికి, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించు కోవడానికి,ప్రపంచ వేదికపై గుర్తింపు పొందేందుకు ఇది తోడ్పడనుంది. గీతంలో జరిగిన ప్రాథమిక రౌండ్ పోటీలలో పలు విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని,వారి సృజనాత్మకత,సాంకేతిక నైపుణ్యం,స్థిరమైన అభివృద్ధి పట్ల నిబద్ధతను ప్రదర్శించారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయం

**సదాశివపేట మార్కెట్ కమిటీ సర్వసభ సమావేశం**

**వైస్ చైర్మన్ కంది కృష్ణ**



**మెదక్, అక్షిత బ్యూరో:** రైతుల సంక్షేమమే ధ్యేయమని సదాశివపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ అన్నారు. శనివార సదాశివపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ సర్వసభ సమావేశం వైస్ చైర్మన్ కంది కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మాసంలోని ఆదాయ , వ్యయాలు, మార్కెట్ అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది. రైతుల సంక్షేమ%శీ% కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు నిర్ణయించారు. అలాగే వ్యవసాయ మార్కెట్ తరుపున మరిన్ని కార్యక్రమాలు అయినా నిర్వహించడానికి సహకారం అందిస్తామని పేర్కొ న్నారు. ఈ సమావేశంలో మండలంలోని ఉచిత పశు వైద్యశిబిరం గురించి, సిసిఐ పత్తి కొనుగోలు ప్రారంభం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పట్లోళ్ల శివకుమార్, మధుకర్ రెడ్డి, నరేందర్ గౌడ్, చవాన్, సోమ్లా, కొత్త లక్ష్మణ్ కుమార్, కొమ్ము రమేష్, యూసుఫ్, కళావతి, మార్కెట్ కమిటీ కార్యదర్శి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కి గుడ్‌బై , జాగృతి బాటలో శీలం వీరేందర్



**అక్షిత న్యూస్ / గాజులరామరం :** ఉద్యమ దశలో తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించిన నాయకుడు శీలం వీరేందర్ ఇప్పుడు కొత్త రాజకీయ దిశగా అడుగుపెట్టారు. బీఆర్ఎస్ పార్టీకి వీడ్కోలు పలికి, కవిత ఆధ్వర్యంలోని తెలంగాణ జాగృతిలో శనివారం ఆయన అధికారికంగా చేరారు. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి జాగృతి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరేందర్ మాట్లాడుతూ – తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడి సాధించుకున్నాం. పదేళ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నా, ఉద్యమం నుండి పార్టీతో పాటు నడిచిన అనేకమంది కార్యకర్తలకు సరైన గుర్తింపు రాలేదు. నేనూ ఆ జాబితాలో ఒకణ్ణి. ప్రజల కోసం, వారి శ్రేయస్సు కోసం పనిచేయాలనే ఉద్దేశంతో కవిత చూపిన మార్గంలో జాగృతి ద్వారా ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాను అన్నారు. అలాగే జాగృతి కేవలం ఒక సంస్థ కాదు, అది తెలంగాణ ఆత్మ. మన సంస్కృతి, సాహిత్యం, సామాజిక చైతన్యానికి ప్రతిరూపం. జాగృతి ద్వారా తెలంగాణ భావజాలాన్ని బలపరచడం, ప్రజలలో చైతన్యం రగిలించడం నా లక్ష్యం అని వీరేందర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి మారన్న, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లలిత, లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ యాదవ్, ఇతర రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నేతలు, కార్యకర్తలు వీరేందర్ చేరికను హర్షించారు.

## మాక్కవీస్ లాబ్రికేంట్ ఆయిల్ డిస్ట్రిబ్యూటర్ గోదాంలో అగ్నిప్రమాదం.

### ఫైర్ ఫైర్ సిబ్బంది సకాలంలో చేరుకొని మంటలు ఆర్పి వేయడంతో తప్పిన ప్రమాదం.




**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** మాక్కవీస్ లాబ్రికేంట్ ఆయిల్ డిస్ట్రిబ్యూటర్ గోదాం లో అగ్నిప్రమాదం సంభావించింది.:మాక్కవీస్ లాబ్రికేంట్ ఆయిల్ డిస్ట్రిబ్యూటర్ పేరుతో డీలర్ ఆయిల్ గోడౌన్ నిర్వహిస్తున్నారు. శనివారం ఒక్కసారిగా గోడౌన్ లో మంటలు చెలరేగాయి. విషయాన్ని గుర్తించిన గూడెం సిబ్బంది స్థానికులు వెంటనే పరుగులు తీశారు. మంటలో పెద్ద ఎత్తున వ్యాప్తి చెందడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని సిబ్బంది చుట్టుపక్కల ప్రాంతాల షాపుల నిర్వాహకులు బయటికి పరుగులుత్తారు. అప్పటికే గోడౌన్ నుంచి భారీగా ఎగిసిపడుతున్న మంటలు దేనికి తోడు దట్టమైన పొగ ఆల్మోక్ అవడంతో ప్రజలు తీవ్ర భయాందోళన గురయ్యారు. స్థానికులు ఈ విషయాన్ని ఫైర్ సిబ్బందికి చేరవేయడంతో సకాలంలో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. అగ్ని ప్రమాదంలో పెద్ద ఎత్తున ఆస్తి నష్టం వాటిల్లినట్లు పోలీసులు పేర్కొన్నారు ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆటో డ్రైవర్‌ను అతికిరాతకంగా పొడిచి చంపిన దుండగులు

### హత్యకు సంబంధించిన వివరాలు తెలియాల్సిన ఉంది.

### మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో అర్ధరాత్రి ఘటన.



**రాజేంద్రనగర్(అక్షిత ప్రతినిధి)** ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్న ఓ వ్యక్తిని ప్రత్యర్థులు అత్యంత దారుణంగా పొడిచి హత్య చేశారు. ఈ సంఘటన రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో చోటు చేసుకుంది. మైలార్ దేవ్ పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... వట్టేపల్లి ప్రాంతానికి చెందిన అఫ్రోజ్ (21) వృత్తిరీత్యా ఆటో డ్రైవింగ్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇతనికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు సంతానం. అఫ్రోజ్ రాత్రి వేళల్లో ఆటో నడపడం తద్వారా వచ్చే డబ్బులతో కుటుంబాన్ని పోషించుకోవడం వృత్తిగా కొనసాగిస్తున్నాడు. అర్దేపహార్డ్ ప్రాంతంలో నివాసం ఉండే అఫ్రోజ్ కు తన స్నేహితులతో చిన్నపాటి వివాదాలు ఉన్నాయి అని తెలుస్తుంది. రోజు మాదిరిగానే అఫ్రోజ్ తన ఆటోను తీసుకొని వ్యాపారానికి బయలుదేరాడు. అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో అర్దేపహార్డ్ దర్గా ప్రాంతంలో ఆటోలో ఉన్న అఫ్రోజ్ ను గమనించుకున్న ప్రత్యార్థులు ముందస్తు వేసుకున్న ప్రణాళికలో భాగంగా అఫ్రోజ్ ను వేటాడి వెంటాడి కత్తులతో అతి కిరాతకంగా పొడిచే దారుణంగా హత్య చేశారు. అఫ్రోజ్ హత్యకు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. దుండగులు అఫ్రోవసును హత్య చేసే క్రమంలో సంఘటన స్థలంలో ఓ పదునైన కత్తితో పాటు సెల్ఫోన్ లభించింది. హత్య విషయాన్ని తెలుసుకున్న స్థానికులు వెంటనే 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించడంతో 100 సిబ్బంది హత్య జరిగిన చోటు మహిళాదేవపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తున్నట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.

మైలార్ దేవ్ పల్లి పోలీసులు అత్తచెరిన సంఘటన స్థలానికి చేరుకునే లోగా దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. అఫ్రోజు ను ఎవరు హత్య చేశారో తెలిస్తే అత్తకు గల కారణాలు క్షుణ్ణంగా తెలుస్తాయని పోలీసులు భావిస్తున్నారు. హత్యకు గురికావడానికి అక్రమ సంబంధం కారణమా..? లేక స్నేహితుల మధ్య నెలకొన్న వివాదామా,..? మరి ఏమైనా డబ్బు లావాదేవీల మధ్య వ్యత్యా జరిగిందా అని పోలీ సులు అనుమానిస్తున్నారు. అప్రోజ్ను అంతం అంది ంచిన దుండగులు పట్టుబడితే పూర్తి వివరాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు పేర్కొంటున్నారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి దర్యాప్తును చేపట్టారు. హత్య జరిగిన చోటు అలాగే నిందితులు పారిపోయిన పరిసరాల ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించేందుకు పోలీసులు ముమ్మర విత్తనాలు కొనసాగిస్తున్నారు. సాధ్యమైనంత త్వరలో అప్రోచ్ హత్య కేసును చేదిస్తామని పోలీసులు పేర్కొన్నారు.

## సమన్వయం ఏకాగ్రతతోనే సృజనాత్మకత

### గీతం విద్యార్థులకు నృత్య వ్యక్తీకరణ కదలికలపై ట్రిబుల్ ఐటీ ఆచార్యుడి శిక్షణ





**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** నృత్య సాధనలో సమన్వయం, ఏకాగ్రత, సృజనాత్మక ఆలోచనను మెరుగుపరచడంతో పాటు వారి కదలికపై విశ్లేషణాత్మక అవగాహనను పెంపొందిస్తాయని ట్రిబుల్ ఐటీ,హైదరాబాదు అధ్యాపకుడు డాక్టర్ జయచంద్రన్ సురేంద్రన్ అన్నారు.గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని లలిత,ప్రదర్శన కళలు(ఫైన్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్) విభాగం ఆధ్వర్యంలో 'కదలికల ఉద్యమం'పేరిట రెండు రోజుల కార్యశాలను నిర్వహించారు.కాళ్ల స్థానాలు, పాదాల ద్వారా కదలిక యొక్క విభిన్న రీతులపై ఈ కార్యశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.నృత్యాన్ని ఆకర్షణీయంగా, మేధోపరంగా ఉత్తేజపరిచేలా ప్రదర్శించారు. నృత్య అక్షరాస్యతపై డాక్టర్ జయచంద్రన్ కొనసాగిస్తున్న పరిశోధనలో భాగంగా,ఏదైనా ఒక రూపం లేదా శైలి యొక్క సరిహద్దులను అధిగమించే నృత్యం యొక్క సమగ్రమైన బోధనను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ కార్యశాల కొనసాగింది.ఆచరణాత్మక అన్వేషణ ద్వారా నృత్య కదలికలకు ఆధారమైన సంక్లిష్ట నమూనాలను గుర్తించి అర్థం చేసుకోమని విద్యార్థులను ప్రోత్సహించారు.నృత్య సౌందర్యం,సంక్లిష్టత తరచుగా సరళమైన తార్కిక,గణిత నిర్మాణాల నుంచి ఉత్పన్నమవుతాయని,ఈ అంతర్లీన నమూనాలను అర్థం చేసుకోవడం ద్వారా,నృత్యకారులు వివిధ శైలులలో వారి సొంత కదలికలను సృజనాత్మకంగా నిర్మించుకోవచ్చని డాక్టర్ జయచంద్రన్ ఉద్బోధించారు. శారీరక కదలికలు,తలపుల (అభిజ్ఞా)సవాలును కలిపి ఆలోచనాత్మకంగా రూపొందించిన మేధస్సు కసరత్తులో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.ఈ కార్యశాలను లలిత, ప్రదర్శన కళల విభాగం,నృత్య విభాగం అధ్యాపకులు డాక్టర్ లలితా సింధూరి, పీ.బీ.వైష్ణవి సమన్వయం చేశారు.మొత్తంమీద,ఈ కార్యశాలలో పాల్గొన్నవారికి నృత్య సృష్టి,వివరణపై లోతైన అవగాహనను కల్పించారు. విమర్శనాత్మకంగా ఆలోచించడానికి,లోతుగా గమనించడానికి,తర్కం,లయ, ఊహల సామరస్యం ద్వారా విద్యార్థులు తమదైన ప్రత్యేక నృత్య వ్యక్తీకరణలను అభినయించేలా ప్రేరేపించింది.

# రక్తదానం చేయండి..

### ప్రాణ దాతలుగా నిలవండి

### రక్త దానం చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్




**మెదక్, అక్షిత బ్యూరో :** "పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డే" వారోత్సవాలలో భాగంగా శనివారం నాడు సంగారెడ్డి జిల్లా ఆర్మ్‌డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. రక్తదాన శిబిరంలో జిల్లా ఎస్పీ స్వయంగా రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ.. విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరించుకుంటూ.. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని, నాతో పాటుగా అధికారులు, సిబ్బంది, సంగారెడ్డి పట్టణ ప్రజలు వివిధ సంఘాలకు చెందిన యువకులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున వచ్చి రక్త దానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 114 యూనిట్ల బ్లడ్ ను సేకరించడం జరిగిందన్నారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, మీరు చేసే ఈ రక్త దానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుం దన్నారు. కులమత భేదం లేని, గ్రూపులు మాత్రమే కలిగి వున్న ఈ రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేం కాబట్టే రక్తానికి ఉన్న విలువ అపారమైనది. అందువల్ల ప్రతి ఒక్కరూ రక్తాన్ని దానం చేసి ప్రాణాలను కాపాడే రక్త ప్రధాతలుగా నిలవాలని ఎస్పీ సూచించారు. రక్తదాన శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున ఎస్పీ ప్రత్యేక అభినం దనలు తెలియజేస్తూ, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో జిల్లా ఎస్పీతో పాటు, అదనపీ ఎస్పీ రఘునందన్ రావ్, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ రమేష్, కిరణ్ కుమార్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, మెడికల్ అధికారి వెంకట రామ్, పోలీస్ డాక్టర్ జ్యోతి, ఆర్.ఐ.లు, రామారావ్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, పోలీస్ సిబ్బంది, బ్లడ్ బ్యాంకు కు చెందిన రేగళ్ల రాజు, విజయ్ మరియు పట్టణ యువత తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



## యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ఫ్రీ మెగా మెడికల్ క్యాంపు...

### శ్రీరంగాపురం కాలనీ, మియాపూర్ మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ , బిగ్ టీవీ సహకారంతో..







**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మరియు చైర్మన్ ,మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, యల మంచి ఉదయ్ కిరణ్ మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగాపురం గణేష్ మండపం వద్ద శ్రీ రంగాపురం కాలనీ నందు మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపుకు ముఖ్య అతిథులుగా వి. జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్, టిపి సి సి జనరల్ సెక్రటరీ, జి హెచ్ ఎం సి స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఉప్పలపాటి శ్రీకాంత్ మియాపూర్ 108 డివిజన్ కార్పొరేటర్, మువ్వ సత్యనారాయణ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, పూవ్వాడ నయన్ రాజ్ మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, శ్రీమతి శ్రీవిద్య మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సీఈఓ యలమంచి ఉదయ్ కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గా సేవలందిస్తూ సామాజిక సేవ పట్ల నిబద్ధతతో, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో పనిచేస్తు ప్రజల మన్ననలు అందుకుంటున్న మియాపూర్ కి చెందిన యువ నాయకుడు యలమంచి ఉదయ్ కిరణ్ , ఇటీవల రెండు ప్రతిష్టాత్మక జాతీయ గౌరవాలను అందుకుని తెలంగాణకు, మియాపూర్‌కు గర్వకారణంగా నిలిచారు.

**సేవా ప్రస్థానంలో కీలక కార్యక్రమాలు:**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు, జ్యామితీ బాక్సులు పంపిణీ.. చలివేంద్రాలు మియాపూర్ డివిజన్‌లో వేసవిలో ఉచిత తాగునీరు, వృద్ధాశ్రమాల్లో పండ్ల పంపిణీ పోషకాహార పరిరక్షణ మెగా మెడికల్ క్యాంపులు ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ, అనాథ ఆశ్రమాల్లో ఆహార పంపిణీ ఆరోగ్యకరమైన భోజనాలు, వికలాంగుల కోసం ప్రత్యేక అవసరాలు అవసరమైన సామగ్రి పంపిణీ,ఆహారంతో పాటు పుస్తకాలు వికలాంగుల కోసం జీవనోపాధి, విద్యా మద్దతు, యువత కోసం క్రీడా ప్రోత్సాహం అవార్డులు, క్రీడా కిట్లు పంపిణీ,వాలీబాల్, కేరమ్ బోర్డులు పంపిణీ వినోదం కోసం ఆట పరికరాలు, ఉచిత మందుల పంపిణీ అవసరమైన వారికి ఆరోగ్య సహాయం, బెడ్ షిట్ ల పంపిణీ హైజీన్, సౌకర్యం కోసం,దృష్టి పరీక్షల శిబిరాలు ఉచిత కంటి పరీక్షలు, కన్సల్టేషన్,పేద విద్యార్థులకు ఫీజు సహాయం విద్యను కొనసాగించేందుకు మద్దతు, కాలెండర్ విడుదల పంపిణీ సంఘీకతకు మార్గదర్శకంగా మహిళా దినోత్సవ వేడుకలు ప్రేరణాత్మక మహిళలకు గౌరవం, గ్రేస్ అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ప్రేమను ఆహార రూపంలో పంచడం,జి హెచ్ ఎం సి కార్మికులకు ఫుడ్ డ్రైవ్ ఫ్రంట్‌లైన్ వర్కర్లకు కృతజ్ఞత, సమ్మర్ కూలింగ్ స్టేషన్లు ప్రతీ వేసవిలో విశ్రాంతి కేంద్రాలు, అనుబంధ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు వెనుకబడిన ప్రాంతాలకు వైద్య సేవలు యలమంచి ఉదయ్ కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ప్రజల హృదయాలను తాకుతూ, మియాపూర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతును పొందుతున్నాయి. అటు రాజకీయ రంగంలో కూడా అందరూ మన్ననలు పొందుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. గొప్ప పరిణామం అని ,ఇంతటి గొప్ప కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందని నిర్వాహకులను అభినందించారు. యలమంచి ఉదయ్ కిరణ్ తన టీం సభ్యులు వారి సేవలను ఇంకా విస్తృత పరిచి మంచి పేరు తెచ్చుకోవాలి అని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని,రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్‌కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అలాంటి వారి కోసం యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చి ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయం అని, నిర్వాహకులను,వైద్యులను అభినందించారు.. అనంతరం యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ లో వివిధ రకములైన సేవా కార్యక్రమాలకి నాకు సహకరించి ప్రోత్సహిస్తున్న ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారికి మా టీం తరుపున వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు అని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే "ఈ మెగా మెడికల్ క్యాంప్ ద్వారా అనేక మంది కి అవసరమైన వైద్య సహాయం అందించడంలో మా ప్రయత్నం విజయం సాధించింది. మియాపూర్ డివిజన్‌లోని ప్రజల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాము" అని తెలిపారు.

అలాగే, మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ హాస్పిటల్, యాజమాన్యానికి ఉచిత రవాణా మరియు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ప్రజల ఆరోగ్యమేలుకు, మెరుగైన ఆరోగ్య పరిష్కారాలను అందించేందుకు చేసిన గొప్ప ప్రోత్సాహక చర్యలకు సహకారం అందిస్తున్న బిగ్ టీవీ మేనేజ్మెంట్ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సందర్భంగా శ్రీ రంగాపురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. సుమారుగా 600 లమంది కి పైగా వివిధ ఆరోగ్య పరీక్షలు ఈ క్యాంపులో చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కేశవ్ రావు (అధ్యక్షులు), బి ప్రసాద్ (ఉపాధ్యక్షులు), కెకె మూర్తి రాజు (జనరల్ సెక్రటరీ), రమేష్ పి (జాయింట్ సెక్రటరీ), శ్రీరాములు (కోశాధికారి), గోపాల్ , ఎం.ఎస్.ఎన్. రాజు , షాబుద్దీన్ గారు, రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ , పట్వారీ శశిధర్, మద్రపు గంగాధర్, ఆలపాటి శివాజీ, కావూరి ప్రసాద్, రావిపాటి వెంకటేశ్వర్లు, కనిగంటి ప్రభాకర్, పట్టాభి నల్లూరి, మన్నేపల్లి సాంబశివరావు, రావిపాటి కోటేశ్వరరావు, రాచమల్ల భాస్కర్ గౌడ్, సిహెచ్ సాంబయ్య, రాజేశ్వరి వెంకటేశ్వర్లు, మిర్యాల ప్రీతం, సాయి కృష్ణ, సాధన, సత్య రెడ్డి, తాండ్ర రామచంద్ర గౌడ్, పద్మిని ప్రియదర్శిని, వెంకటేష్, గోకినపల్లి రమేష్, శివ ముదిరాజ్ ప్రవీణ్, నాగ సాయి, నరేష్, వినోద్, వంశీ చౌదరి, వాసు కామినేని, సాయి నిఖిల్, రత్న చారి, నాగ సాయి బొబ్బ, మధు, శరత్, రాధా కృష్ణ, శివ ప్రసాద్, సర్దార్, నరేష్, కర్రి నాని, తులసి, నరేష్, దినేష్ గౌడ్, కార్తీక్, కేవీ రావు, బాషా, రవి, వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, ఇరాన్ జగన్ రామస్వామి, కిరణ్, బండి రామకృష్ణ, సురేష్, మహమ్మద్ సర్దార్, నరేష్, సంజయ్, ధన్రాజ్, ప్రశాంత్, సల్మాన్, ఆసిఫ్, కరీం, మణిక్, శేఖర్, ప్రసాద్, రఘు, వలభనేని సత్యనారాయణ, వలభనేని నరసింహ రావు, ప్రకాష్, సత్య రెడ్డి, శేషగిరి రావు మరియు అనేకమంది ప్రముఖులు ఘనంగా పాల్గొన్నారు. ఈ ట్రస్ట్ యొక్క నిరంతర కృషి మియాపూర్, తెలంగాణ వ్యాప్తంగా శాశ్వత ప్రభావాన్ని సృష్టిస్తూ, సామాజిక సేవ , సామాజిక శ్రేయస్సుకు స్ఫూర్తినిస్తోంది.

# శంషాబాద్‌లో అలరించిన సదర్ వేడుకలు.

### పాల్గొన్న పలు రాజకీయ నేతలు.

**శంషాబాద్ అక్షిత ప్రతినిధి:** సదర్ ఉత్సవాన్ని పురస్కరించుకొని శంషాబాద్ లో యాదవ సంఘం సోదరులు నిర్వహించిన సదరు ఉత్సవాలు అంగ రంగ వైభావంగా నిర్వహించారు. యాదవ సోదరులు దున్నపోతులను సుందరంగా అలకరించి ముసాబయిన దున్నపోతులను సదర్ వేదికవద్దకు తీసుకువచ్చి వాటిచే అలరించే, అబ్బురపరిచే విన్యాసాలు నిర్వహించారు. అత్యంత ప్రతిభను కనపరచిన దున్నపోతుల నిర్వాహకులకు



బహుమతులు అందజేసిన దున్నలను సన్మానించారు.

సదర్ వేడుకలకు రాజేంద్రనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే క్యాండిడేట్ తోకల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ బండి గోపాల్ యాదవ్,డాక్టర్ ప్రేమ్ రాజు,మున్సిపల్ ప్రెసిడెంట్ దేవేందర్, సెక్రటరీ విజయభాస్కర్ రెడ్డి, రాజు రెడ్డి, మహిపాల్ రెడ్డి, బీజేవైఎం ఆర్ఆర్ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్, ఆర్ఆర్ డిస్ట్రిక్ట్ ఓబిసి మోర్చా స్పోక్స్ పర్సన్ రాహుల్ గాజుల, బీజేవైఎం మున్సిపల్ ప్రెసిడెంట్ వంశీ యాదవ్, వీరేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి,ఇతర నాయకులు యాదవ సోదరులు పాల్గొనడం జరిగింది.

## సత్తుపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో న్యాయ చైతన్య సదస్సు




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో శనివారం రోజు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు న్యాయ చైతన్య సదస్సు సత్తుపల్లి జడ్జి యం. శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్జి శ్రీనివాసరావు మాట్లా డుతూ కోర్టులు ఎన్ని రకాలుగా ఉంటాయి, ఏ కోర్ట్ లో ఏ ఏ కేసులు వాదిస్తారో వివరంగా తెలియజేశారు. అలాగే ప్రాంసరీ నోట్ ఏవిధంగా రాయాలి, అది ఎంత కాలం వరకు చెల్లు బాటు అవుతుంది, ప్రాంసరి నోట్ మీద కేసుకు సంబంధించి కోర్టుకు ఏవిధంగా వెళ్లాలో తెలియజేశారు. అలాగే సివిల్ కేసులంటే ఏమిటి, క్రిమినల్ కేసులంటే ఏమిటి, బెయిల్ బుల్ కేసులు గురించి, నాన్ బెయిల్ బుల్ కేసుల గురించి వివరించారు. ఆడపిల్లలు సమాజంలో ఏవిధంగా నడుచు కోవాలో వివరించారు. అలాగే ఈ సదస్సు సందర్భంగా బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కోర్టులకు సంబంధించి , కేసులకు సంబంధించి చాల విషయాలు విద్యార్థులకు తెలియజేసినందుకు సత్తుపల్లి జడ్జికి ధన్యవాదాలు తెలియజేసి, జడ్జి ని ఘనంగా సన్మానిం చడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి భాగ్యలక్ష్మి, లలితమ్మ, ప్రమీల, కల్పన, సత్యనారాయణ, కృష్ణవేణి, రామారావు, రాణి, శ్వేత,సమ్మక్క, శిరోమణి, వెంకటేశ్వరరావు, సౌజన్యపాల్గొన్నారు.

## కుంచపర్తి లో మురుగు నీటితో రోగాల బారిన పడ్డ కుటుంబం

### ప్రజల ప్రాణాలు పోతున్నా పారిశుద్ధ్య పనులు సున్న






**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని కుంచపర్తి గ్రామంలో ఒక కుటుంబం వారు స్నానం చేసిన మురుగు నీరు ఇంకుడు గుంత నిర్మించకుండా బయటకు రోడ్డు మీదకు వదలడం వల్ల అదే గ్రామంలో నివసించే పక్క ఇంటి ఓ చిరువ్యాపారి వనమా శ్రీను,రమాదేవి కుటుంబం పారిశుధ్యం పడకేసి గత సంవత్సరం కాలంగా రోగాల బారిన పడుతున్నారు. ప్రస్తుతం బ్లెడ్,యూరిన్ ఇన్ఫెక్షన్ లు సంభవించి మండల కేంద్రంలోని ఆరోగ్య మాతా ఆసుపత్రి లో చికిత్స తీసుకొని తిరిగి ఇంటికి వచ్చాక కూడా అదే మురుగు నీటి దుర్గంధంతో జీవించడం వల్ల వ్యాధి తగ్గుముఖం పట్టడం లేదు. ఇట్టి విషయమై స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి కి పలుమార్లు విజ్ఞప్తి చేసినా చూస్తాం చేస్తాం అంటూ కాలం వెల్లబుచ్చుతున్నారు. ఇటీవల అట్టి విషయమై ఎంపీడీఓ పరిమి రాజారావు మురికి నీరు పరిశీలన చేసి సంబంధిత కుటుంబం వారికి నోటీసు జారీ చేయించినా ఖాతరు చేయడం లేదని వినికిడి. మరి చట్ట ప్రకారం విద్యుత్ కటింగ్,నీటి కుళాయి కటింగ్ చేయాల్సి ఉన్నా చేయకపోవడం వెనుక దాగి ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. చిరు వ్యాపారి కుటుంబం ప్రాణాలు పోయినా పట్టదా ?అని మీడియా ఎదుట శనివారం వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## బెంగళూరు జాతీయ రహదారిపై ప్రైవేటు ట్రావెల్ బస్సులను తనిఖీలను నిర్వహించిన ఆర్టీఏ అధికారులు.

**శంషాబాద్,రాజేంద్రనగర్,అక్షిత ప్రతినిధి:** గత రెండు రోజుల క్రితం హైదరాబాద్ మహానగరం నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాదానికి గురై 19 మంది ప్రయాణికులు సజీవ సమాధి అయిన నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల అధికారులు అప్రమత్తమయ్యారు. సరైన సేఫ్టీ విధానాలను పాటించకపోవడం ద్వారానే ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నట్లు అధికారులకు సమాచారం అందడంతో శని వారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని దుర్గా నగర్, అరాం ఘర్ గగన్ పహాడ్ శాతం రాయి శంషాబాద్ తదితర ప్రాంతాల వద్ద ఆర్టీఏ అధికారులు పోలీసులు ట్రాఫిక్ పోలీసుల సహకారంతో బెంగళూరు నుంచి హైదరాబాద్కు వస్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సుల్లో ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్లు అలాగే అగ్ని ప్రమాద నివారణ చర్యలు, మెడికల్ కిడ్స్, బస్సులు నడిపేందుకు ప్రభుత్వము నుంచి అవసరమైన అన్ని అనుమతులు ఉన్నాయా లేవా అనే విషయాలపై క్షుణ్ణంగా అనేక ప్రైవేటు ట్రావెల్ బస్సులను తలిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించక పోవడంతోనే ప్రమాదం సంభావించి అమాయక ప్రయాణికులు అగ్నికి ఆహుతి అయ్యారని అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్టీఏ అధికారులు నిర్వహించిన తనికెల్లో ఐదు ప్రైవేటు ట్రావెల్ బస్సులు నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్నట్లు గుర్తించారు వాటిపై కేసు నమోదు చేసిన ఆర్టీఏ అధికారులు బస్సులను స్వాధనపరచుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పోలీస్ ఫ్లాగ్ డే -2025 సందర్భంగా 15వ బెటాలియన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ





**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మండలం గంగారం లో శనివారం నాడు 15 వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ ఆధ్వర్యంలో పోలీసు ఫ్లాగ్ డే-2025 దినోత్సవాలలో భాగంగా బెటాలియన్ నుండి గంగారం గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించటం జరిగింది. బెటాలియన్ సిబ్బంది మరియు అధికారులు ఈ బైక్ ర్యాలీ కార్యక్రమములో పాల్గొనటం జరిగినది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బెటాలియన్ అదనపు కమాండెంట్ ఏ. అంజయ్య మాట్లాడుతూ పోలీసు అమర వీరుల ఆత్మకు శాంతి కలగలనే కాంక్షతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోలీసు అమరవీరుల దినోత్సవము సంధర్భముగా సిబ్బంది మరియు అధికారులు బైక్ ర్యాలీని నిర్వహించటం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమా నికి బెటాలియన్ అసిస్టెంట్ కామాండెంట్స్ ఎస్.శ్రీధర్ రాజా మరియు యస్.డి.రంగారెడ్డి మరియు ఆఫీసర్స్, కానిస్టేబుల్ ఆఫీసర్స్ పాల్గొనడం జరింది.

# డయల్ 100 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్






**వరంగల్, అక్షిత బ్యూరో:** డయల్ 100 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని కాకతీయ విశ్వవిద్యాలయము సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న కేసులను సమీక్ష జరిపడంతో పాటు పెండింగ్ కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల కఠినంగా వ్యవహారిస్తూనే వారి కదలికలు, స్థితి గతులపై నజర్ పెట్టాలని, గత కొద్ది కాలంగా రౌడీ షీటర్లు స్థానికంగా లేకుంటే, అతను ప్రస్తుతం నివాసం వుంటున్న ప్రాంతానికి చెందిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని. చోరీలకు పాల్పడిన నిందితులతో పాటు, గంజాయి విక్రయాలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని. సైబర్ నేరాల్లో కేవలం బాధితులు నష్టపోయిన సొమ్మును తిరిగి ఇప్పించడమే కాకుండా, నిందితుడి పట్టుకొనేందుకు స్టేషన్ అధికారులు కృషి చేయాలని, పొక్సో కేసుకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలన్ని గడువు లోపు పూర్తి చేయాలని.

రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ అధికారిగా ఎస్. ఐ స్థాయి అధికారి తప్పక విధులు నిర్వర్తించాలని, ట్రాఫిక్ పోలీసుల తరహాలోనే స్టేషన్ అధికారులు తమ పరిధిలో పెండింగ్ లో వున్న ట్రాఫిక్ జరిమానాదారులకు ఫోన్ చేసి జరిమానా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని. చోరీ కేసుల్లో రికవరీ శాతాన్ని పెంచాలని, చోరీలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయడంతో పాటు నిందితులు దేశంలో ఎక్కడ వున్న అరెస్టు చేసేందుకు పోలీస్ అధికారులు ప్రణాళికను రూపోందించుకోవాలని, కేసుల్లోని నిందితులను అరెస్టు చేయడంలో స్టేషన్ అధికారులు అలసత్వం వహించోద్దని, నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భాగస్వాయ్యంతో సిసి కెమెరాల ఏర్పాటుకై కృషి చేయడంతో సిసి కెమెరాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా నిందితులకు కచ్చితంగా శిక్ష పడే రీతిలో పోలీస్ అధికారులు దర్యాప్తు చేపట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నేర చరిత్ర వున్న వ్యక్తుల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు అందుబాటులో వుందాలని, ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్ కేసులను ట్రాఫిక్ పోలీసులతో పాటు, లా అండ్ ఆర్డర్ పోలీసులు నమోదు చేయాల్సి వుంటుందని. పోలీస్ స్టేషన్లలో ఆహ్లాదకరమైన వాతవరణం కోసం మొక్కల పెంపకంతో పాటు స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రంగా వుంచాలని ఇందుకోసం ప్రతి శుక్రవారం పోలీస్ స్టేషన్ లో శ్రమదానం శ్రమదానం చేయాల్సి వుంటుందని సిపి పోలీస్ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో ఈస్ట్ జోన్, వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్,డిసిపి అంకిత్‌కుమార్, వరంగల్ , జనగాం ఏఎస్పీ చేతన్‌నితిన్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్‌రావు, బాలస్వామి,తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గోన్నారు

## గంగారంలో రెనాల్ట్ నిస్సాన్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్

# ఇంజినీర్ ఉద్యోగాలకు పలువురిఎంపిక

**సత్తుపల్లి , అక్షిత న్యూస్ :** సత్తుపల్లి మండలం బి.గంగారంలోని సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ), ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ట్రిపుల్ ఈ) మెకానికల్ ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన మరొక ప్రముఖ కంపెనీ ఐన రెనాల్ట్ నిస్సాన్ చెన్నై వారు జాతీయస్థాయిలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించటం జరిగింది. ఈ ఇంటర్వ్యూలకు తమ కళాశాల నుంచి 92మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరు అయినట్లు కళాశాల ట్రైనింగ్ మరియు ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ డియన్ వి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ ఇంటర్వ్యూలను కంపెనీ హెచ్ ఆర్ మేనేజర్ అయిన యం.ప్రకాష్ కంపెనీ యొక్క విధానంలో ప్రీ ప్లేస్ మెంట్ టాక్, రాతపరీక్ష, టెక్నికల్ హెచ్ ఆర్ మరియు మౌఖిక ఇంటర్వ్యూ ద్వారా గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజనీర్, ప్రొడక్షన్ ట్రైనీ ఇంజినీర్లుగా 40మందిని ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగిందని కంపెనీ ప్రతినిధి తెలిపారు. అదేవిధంగా ప్రతినిధి గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజనీర్, ప్రొడక్షన్ ట్రైనీ ఇంజినీర్లుగా వివిధ కేటగిరిల్లో ఈసిఈ విభాగం నుంచి 33మంది, ట్రిపుల్ ఈ విభాగం నుంచి 6మంది, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నుంచి 1 మొత్తం 40మంది ఉద్యోగం పొందినట్లు కళాశాల సెక్రటరియేట్ మరియు కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. కళాశాల సెక్రటరియేట్ మరియు కరస్పాండెంట్ దాసరి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి జాతీయస్థాయి రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా మ్యానుఫ్యాక్చరింగ్ ఇంజనీర్, డిజైన్ ఇంజినీర్లుగా కొలువులు సాధిస్తున్న పరంపరలో మరో అద్భుత అవకాశం అందిపుచ్చుకున్న తమ కళాశాల ఆణిముత్యాలు అత్యున్నత ప్రతిభ కనబరచి గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజనీర్, ప్రొడక్షన్ ట్రైనీ ఇంజినీర్లుగా ఉద్యోగం సాధించారని వీరి యొక్క విద్య నైపుణ్యం క్షుణ్ణంగా పరిశీలించి వినూత్న విషయాలపై విద్యార్థినీ,విద్యార్థులు కలిగి ఉన్న అవగాహన ద్వారా మ్యానుఫ్యాక్చరింగ్ ఇంజనీర్, డిజైన్ ఇంజినీర్లుగా వివిధ కేటగిరిల్లో ఇంజినీర్లుగా ఉద్యోగానికి ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. చివరి సంవత్సరం పూర్తి అయిన వెంటనే ఉద్యోగంలో చేరవలసి ఉంటుందని. ఉద్యోగాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు దక్షిణ భారతదేశం అయినటువంటి బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలలో ఉద్యోగం చేయవలసి ఉంటుందని. వీరికి జీతం సంవత్సరానికి 3.5 లక్షల రూపాయలు సంవత్సరం ప్యాకేజీ ఇవ్వటం జరుగుతుందని చెప్పారు.



ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద వర్చువల్ గా విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ వూటుకూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సంస్థ సేవలను వినియోగించుకోవడానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు, తద్వారా విద్యార్థులకు ప్రాజెక్టులు, ఇంటర్న్‌ల్ షిప్ లు మరియు ఇండస్ట్రియల్ టూర్ లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి.శేషారత్నకుమారి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు సియస్ఈ విభాగాధిపతి డాక్టర్ షేక్. యాకూబ్ , కళాశాల ట్రైనింగ్ మరియు ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ డియన్ వి కృష్ణారెడ్డి , కళాశాల ఈసిఈ, ట్రిపుల్ ఈ విభాగాధిపతులు డాక్టర్ పాముల.శేఖర్ బాబు , కె.రామకృష్ణప్రసాద్, మెకానికల్ విభాగాధిపతి శ్రీ వి. వెంకట రామి రెడ్డి, అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు పాల్గొన్నారు. కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్ ఉద్యోగ అర్హత సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## మహిళల నుండి బంగారు పుస్తెల తాళ్లను, బైకు

# దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు

**వివరాలను వెల్లడించిన డి.ఎస్.పి కె. శివరాంరెడ్డి**

**నిందితుడి వద్ద నుండి 15 లక్షల విలువగల 9.5 తులాల బంగారు ఆభరణాలు**

**02 మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు**



**నార్కట్ పల్లి, అక్షిత న్యూస్**మండలంలోని దాసరి గూడెం గ్రామానికి చెందిన ఉప్పుల సునీత 18.10.2025 రోజున ఉదయం 10 గంటల సమయంలో తన పత్తి చేనులో పనిచేసుకుంటూ ఉండగా ఆమె దగ్గరికి ఒక గుర్తు తెలియని వ్యక్తి బైక్ పై వచ్చి బైక్ దిగి ఆమెని మాటల్లో పెట్టి మెడలో ఉన్న మూడు తులాల పుస్తెలతాడును లాక్కొని వెళ్లడానికి ప్రయత్నిస్తుండగా ఆమె గట్టిగా అరుస్తూ అతన్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్న సమయంలో అటుగా వెళుతున్న పూలగోని సైదులు మరియు ఉప్పుల మోహన్ రెడ్డి అతని పట్టుకొని పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే నార్కట్ పల్లి పోలీసులు అక్కడికి చేరుకొని అతని అదుపులో తీసుకోవడం జరిగింది ఇట్టి ఘటనపై నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్లో బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. శనివారం రోజున నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో నిందితుడి వివరాలను తెలిపిన నల్లగొండ డిఎస్పి కె.శివరాం రెడ్డి మాట్లాడుతూ నిందితుడు మునుగోడు మండలం పులిపలుపుల గ్రామానికి చెందిన బొలుగూరి శివను నార్కట్ పల్లి సీఐ కే.నాగరాజు ఆధ్వర్యంలో ఎస్సై డి క్రాంతి కుమార్ మరియు సిబ్బంది అరెస్టు చేశారని తెలిపారు. ఇట్టి చైన్ స్నాచింగ్ కేసు దర్యాప్తులో భాగంగా పైన తెలిపిన నిందితుడిని విచారించగా నేరస్తుడు చెడు వ్యసనా లకు బానిసగా మరియు జులాయిగా తిరుగుతూ చైన్ స్నాచింగ్ మరి బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నాడు ఈ క్రమంలోనే నల్లగొండ రూలర్ మండలంలోని మీరులోని గూడెం అప్పాజీపేట, చర్లపల్లి గ్రామం, మునుగోడు మండలంలోని కాల్వల పల్లి గ్రామంలో, నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు జాతర సందర్భంగా చెరువుగట్టు జాతరలో ,పోతనేనిపల్లి గ్రామంలో గొలుసు దొంగతనాలకు పాల్పడినాడు అంతకు ముందు సాక్షి ఆఫీస్ ఆర్జాల బావి వద్ద పల్సర్ 220 బైక్ మరియు నార్కట్ పల్లి ఫ్లైఓవర్ దగ్గర స్పెండర్ ప్లస్ బైక్ దొంగతనం చేయడం జరిగింది. ఆ రెండు మోటార్ సైకిల్ ను ఉపయోగించి ఒంటరిగా వెళ్లే మహిళల్ని టార్గెట్ చేస్తూ వారితో మాటలు కలిపి వారి మెడలో ఉన్న బంగారం పుస్తెలతాడు గొలుసులను లాక్కొని బైక్ పై పారిపోయేవాడు అతని ఒప్పుకోలు ప్రకారం అతని నుండి 9.5 బంగారు ఆభరణాలు విలువ 15.35 లక్షలు మరియు దొంగతనం చేయడానికి ఉపయోగించే 02మోటార్ సైకిల్ చేసుకున్న పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసును నార్కట్ పల్లి సిఐ కే. నాగరాజు ఆధ్వర్యంలో సమగ్ర విచారణ చేపట్టి నిందితుని వద్ద నుండి బంగారాన్ని రికవరీ చేసిన నార్కట్ పల్లి ఎస్సై డి. క్రాంతి కుమార్ మరియు సిబ్బంది ఏఎస్ఐ ఆంజనేయులు, హెచ్ సి జవహర్, బి.రమేష్ ,ఎస్ డి జానీపాష,కే. సత్యనారాయణ ,బండి గిరి బాబు, సిహెచ్ శ్రీకృష్ణ, కే. సురేష్ గౌడ్ లను నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ అభినందించారు.

# పేద బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ప్రతిభ యూత్

**రూ.10,000/-రూపాయల ఆర్థిక సహాయం అందించిన ప్రతిభ యూత్**

**ప్రచారం కోసం కాదు ప్రజల కోసం మా సేవ**

**ఆపదలో మనిషికి మనిషి అండగా ఉండాలి**

**గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రతిభ యూత్ ప్రయాణం**

**ఆపదలో ఉన్న కుటుంబానికి నిలువెత్తు ధైర్యం ఆర్థిక సహాయం**

**పేదల బాటలో ప్రతిభ యూత్ అసోసియేషన్ అడుగులు**

**ప్రతిభ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పేరాల గోపి**



**నాగారం అక్షిత న్యూస్ :-** సమాజంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి పౌరుడి నైతిక బాధ్యత అని అందరం చెబుతుంటాం. కానీ ఆ మాటలకు నిలువెత్తు నిదర్శనంగా మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో ప్రతిభ యూత్ అసోసియేషన్ మరోసారి మానవతా సేవలను చాటుతుంది. అదే గ్రామానికి చెందిన వంగూరి వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో కొంతకాలంగా బాధపడుతూ ఈ నెల 16న కన్నుమూయగా, కుటుంబం తీవ్రమైన విషాదంలో మునిగిపోయింది. శనివారం మృతుని దశదినకర్మ సందర్భంగా మృతుని కుటుంబానికి ఓదార్పు పలుకుతు ఆర్థిక సహాయం అందించిన ప్రతిభ యూత్ అసోసియేషన్. మృతిచెందిన వెంకటయ్య జీవితం అనేక కష్టాలతో నిండినదని, ముగ్గురు పిల్లలను చిన్న వయస్సులోనే కోల్పోవడం, ఇటీవల కాలంలో తన తండ్రి మరణం కూడా కుటుంబంపై తీవ్ర మానసిక దెబ్బ పడేలా చేసిందని గ్రామస్తులు తెలిపారు. ఇప్పుడు ఇంటికి పెద్దదిక్కు అకాల మరణం చెందడంతో భార్య, ఇంకా పెళ్లి కావలసిన యువతి కూతురు అనిశ్చిత భవిష్యత్తుతో చిక్కుల్లో పడ్డారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆర్థికంగా, మానసికంగా ఆ కుటుంబానికి పునాది వేయడానికి ప్రతిభ యూత్ అసోసియేషన్ ముందుకు వచ్చింది. దశదినం సందర్భంగా క్వింటా బియ్యానికి రూ.5,000/- నగదు రూపంలో రూ.5000/- మొత్తం రూ.10,000/-విలువైన విలువైన సహాయం అందించారు. ఇది కేవలం ఒక ఆర్థిక సహాయం మాత్రమే కాదు, ఆ కుటుంబానికి నిలువెత్తు ధైర్యం నింపే మానవీయ చర్య అని గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పేరాల గోపి మాట్లాడుతూ ప్రతిభ యూత్ కేవలం ఊరేగింపులకు, జాతీయ పండుగ వేడుకలకు, ప్రచార కార్యక్రమాలకే పరిమితం కాదు. గత 20 ఏళ్లుగా ఈటూరు గ్రామ ప్రజల కోసం అనేక సమస్యల పట్ల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఎవరైనా ఆపదలో ఉన్న మా ప్రతిభ యూత్ అసోసియేషన్ ముందుంటుందని అన్నారు. మన సమాజంలోని ప్రతి యువకుడు ఒక జీవితం కోసం వెలుగు చూడగలడు. సేవ చేయడం కోసం పెద్దగా సంపద అవసరం లేదు, మంచి మనస్సు ఉంటే చాలు. ఈ కుటుంబానికి మావల్ల అయిన సాయం చేశామని, భవిష్యత్తులోనూ మృతుని కుటుంబం వెన్నంటే ఉంటామని స్పష్టం చేశారు. అలాగే యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు అవగాహన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులకు సహాయం, దివ్యాంగులకు తోడ్పాటు వంటి అనేక సేవలతో ప్రతిభ యూత్ అసోసియేషన్ ముందంజలో ఉన్నదని తెలిపారు. ప్రతిభ యూత్ అసోసియేషన్ 20 ఏళ్ల ప్రస్థానంలో అనేక సేవా కార్యక్రమాలు చేసిందని తెలిపారు. యువతలో మానవత విలువలు పెరగాలని, విద్య, ఆరోగ్యం, సాంఘిక విపత్తుల బాధితులకు మద్దతు ఇవ్వడంలో ముందు నుంచే ఉన్నామని, మన సమాజ నిర్మాణం మన చేతుల్లోనే ఉండాలని, యువత మా కుటుంబానికి వెలుగు చూపగల సత్తా ఉందని నిరూపిస్తుందని, అందుకే ప్రతి అవకాశాన్ని సేవగా మార్చుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ యూత్ ఉపాధ్యక్షులు బోడ కళ్యాణ్, ప్రధాన కార్యదర్శి వంగూరి ఆవిలమల్లు, మండల పెయింటర్ యూనియన్ అధ్యక్షులు వంగూరి కుమార్, మాజీ అధ్యక్షులు వంగూరి బాలరాజు, యువజన సంఘం అధ్యక్షులు దేవి సందీప్, యూత్ సభ్యులు సర్వీ యాదగిరి, పేరాల ఉపేందర్, దుర్గ స్వామి, నరేష్, ఇవాళ పాపయ్య, యాదగిరి, అవిలయ్య, పరశు రాములు, ఎల్లయ్య, వెంకన్న మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ దవాఖానల లీలలు చెప్పతరమా???

**ఠాకూర్ సినిమాను మరిపించిన మెడి కవర్ దావకాన**




**వరంగల్, అక్షిత బ్యూరో:** హంటర్ రోడ్ లోని మెడికవర్ ప్రైవేట్ ఆసుపత్రిలో మరోసారి ఠాగూర్ సినిమా సీన్ రిపీట్ మృతి చెందిన వ్యక్తికి ట్రీట్మెంట్ చేస్తున్నామంటూ రెండు లక్షలు వసూలు చేసిన ఆసుపత్రి యాజమాన్యం చెన్నారావుపేట మండలం కి చెందిన మహేష్ అనే వ్యక్తి నిన్న గడ్డి మందు తాగి మెడికేవర్ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా.. తమ కుమారుడు శుక్రవారం మృతి చెందగా ఆ విషయం తమకు తెలియకుండా.శుక్రవారం లక్ష రూపాయలు శనివారం లక్ష రూపాయలు వసూలు చేశారని మృతుడి బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు.

విషయం బయటికి వెళ్లడంతో అప్రమత్తమైన ఆసుపత్రి సిబ్బంది బంధువులను మభ్యపెట్టి మృతి దేహాన్ని ఇస్తాము మిగిలిన డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని కుటుంబీకులు తెలిపారుఇటీవల కాలంలో మెడికవర్ ప్రైవేట్ ఆసుపత్రిలో వరుసగా ఇటువంటి ఘటనలు జరుగుతున్న జిల్లా వైద్య శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.చర్యలు ఎలా తీసుకుంటారు అధికార పార్టీకి సంబంధించిన రాష్ట్ర అగ్రనేత బంధువుల దవాఖాన అందునా అధికారుల బల్లకింది మామూలు వెరసి పర్యవేక్షణ లోపం రోగులను పట్టిపీడిస్తున్న కార్పొరేట్ దవాఖానాలు.

## ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** ప్రతి సోమవారం నిర్వహించే 'ప్రజావాణి' ఈనెల 27న రాబోయే సోమవారం రోజున సాధారణంగా జరిగే కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో కాకుండా, ఆర్ డిఓ కార్యాలయం సమావేశ మందిరం(రూమ్ 3), వనపర్తి లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటన లో తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో 27వ తేదీన ఎక్సైజ్ శాఖ లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకా ణాల కేటాయింపు కార్యక్రమం నిర్ణయించబడిన కారణంగా ప్రజావాణి ప్రదేశం తాత్కాలికంగా మార్పు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజలు, ఫిర్యాదుదారులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు ఈ విషయాన్ని గమనించి, నిర్దిష్ట సమయానికి ఆర్ డిఓ కార్యాలయం సమావేశ మందిరం వద్ద హాజరుకావలసిందిగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఇసుక ట్రాక్టరును పట్టుకున్న పోలీసులు



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** శనివారం రోజున ఉదయం 11 గంటల సమయంలో బద్దిపడగ గ్రామంలో హెడ్ కానిస్టేబుల్ అర్ రంగారెడ్డి మరియు పోలీసు సిబ్బంది తో కలిసి వెహికల్ చెకింగ్ చేస్తుండగా బస్వాపూర్ నుండి డ్రైవర్ తాడెం మనోహర్ మరియు దాని ఓనర్ దండమైన మధు ఇద్దరి గ్రామం బస్వాపూర్ ఇద్దరు కలిసి జాన్డీర్ ట్రాక్టర్ లో దొంగతనంగా బస్వాపూర్ పెద్ద వాగు నుండి దొంగ తనంగా ఇసుకను తీసుకొని సిద్దిపేట పిఎస్ వైపు తరలిస్తుండగా పోలీసులు దొరకగా రాజగోపాల్ పేట పిఎస్ కి తీసుకువచ్చి వారి పైన కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినము అని రాజగోపాల్పేట ఎస్సై తెలిపినారు. తరువాత రాజగోపాల్పేట ఎస్సై వివేక్ మాట్లాడుతూ మండలంలో ఏలాంటి అనుమతులు పర్మిషన్లు గానీ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై చట్ట పరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలపారు.

## అవకాశాలకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యలను పెంచుకోవాలి

### అక్షర డిగ్రీ పీజీ కళాశాల స్నాతకోత్సవంలో కార్యక్రమంలో మధుయాష్కి గౌడ్




**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** రాజేంద్రనగర్ లోని అత్తాపూర్ ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్ లో జరిగిన అక్షర డిగ్రీ పీజీ కళాశాల 2022-25 బ్యాచ్ విద్యార్థుల స్నాతకోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థు లకు డిగ్రీ పట్టా సర్టిఫికెట్లను అందజేశారు. మధుయాష్కి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే నాలుగవ పెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిన భారత్ లో ప్రైవేట్ రంగంలోనే ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయన్నారు. అవకాశాలకు అనుగుణంగా విద్యార్థులు స్కిల్స్ ను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం కూడా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచేందుకు కృషి చేస్తున్నారు పేర్కొన్నారు .విద్యార్థినిలు కూడా రాజకీయాల్లోకి రావాలని సూచించారు. మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు కానున్న నేపథ్యంలో మహిళలకు రాజకీయ ప్రాధాన్యత పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఏ అన్యాయం జరిగినా విద్యార్థులు స్పందించాలని సూచించారు. సోషల్ మీడియా ఎంతో ప్రభావితం చేస్తున్న నేటి కాలంలో సమా జంలో జరుగుతున్న వివక్ష, అణచివేత అన్యాయాలపై తమ అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు. కార్యక్ర మంలో కళాశాల చైర్మన్ అంజి రెడ్డి, డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకట్ ప్రసాద్ రుద్రవోని, ప్రిన్సిపల్ మాధవి, సెక్రటరీ మాధురి తదితరులు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ ,డైమండ్స్ కొండాపూర్ షోరూంలో

# అన్కట్ ఆభరణాల ప్రదర్శన..




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** కొండాపూర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కొండాపూర్ షోరూంలో ప్రవేశపెడుతుంది అన్కట్ ఆభరణాల ప్రదర్శన ఈ ప్రదర్శనలో భాగంగా అన్కట్ వజ్రా భరణాలు ప్రదర్శిస్తుంది. ఈ ఆభరణాలు అద్వితీ యమైన కళానైపుణ్యతతో, అంతులేని హుందా తనంతో కూడినవి. నగిషీ చెక్కిన ప్రతీ ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మక తకి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ అన్కట్ ఆభరణాల ప్రదర్శనని ప్రారంభించినమలబార్ గోల్డ్ , డైమండ్స్ మేనేజ్మెంట్ టీం మెంబెర్స్, శ్రేయోభి లాషుల సమక్షంలో ప్రారంభించారు. అన్కట్ ఆభరణాల ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ , డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం, వివాహ పార్టీ సంబరాల కోసం, ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, సమకూర్చారు.

ఈ ప్రదర్శన కొండాపూర్ లో 24 అక్టోబర్ నుండి 02 నవంబర్, 2025 వరకు, నిర్వహించబ డుతుంది.ఈ.అన్కట్ ఫెస్టివల్ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు. అన్ని బంగారు, అన్కట్ రత్నాభరణాల తరుగు చార్జీలపై 30% వరకు తగ్గింపు పొందండి. వజ్రాభరణాల వజ్రాల విలువ పై 30% వరకు తగ్గింపు పొందండి మలబార్ గోల్డ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టీ, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యుఐడి చేయబడిన బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.

## తునికలు కొలతల్లో మోసాలు చేస్తే కఠిన చర్యలు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి** వ్యాపారులు తునికలు, కొలతలలో వినియోగదారులను మోసానికి గురిచేస్తే ఎట్టి పరిస్థితులలోనూ ఉపేక్షించేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని జిల్లా తునికల, కొలతల అధికారి కె వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ సాయి శ్రీనివాస, హరిహర పుత్ర రైస్ మిల్లులు, సిరిపురం, సర్నేనిగూడెం, వెల్లంకి, రామన్నపేట ఐకెపి, పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని కాంటాలను, వేయింగ్ మిషన్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ధ్రువీకరించని బాట్లను, తరాజులను, తూకం యంత్రాలను ఎట్టి పరిస్థితులలో వినియోగించరాదని ఆయన సూచించారు. వినియోగదారులు వేమరపాటుగా ఉంటే మోసపోయే అవకాశం ఉందని, కొలతలు తూకాలు వేసే సందర్భంలో సిగ్గుపడకుండా, చూసి చూడనట్లుగా వ్యవహరించవద్దని ఆయన తెలిపారు. ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు తూకంలో అనుమానం ఉంటే వేరే కాంటపైన తూకం వేసుకొని సరిచూసుకోవాలని, తేడాలుంటే నిగ్గదీసి అడగాలని, వెంటనే సంబంధిత తూనికలు, కొలతల అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. మేమెప్పుడూ అందుబాటులోనే ఉంటామని ఆయన తెలిపారు. ఆయన వెంట పిఏసిఎస్, ఐకేపీ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలికి సన్మానం.. పాల్గొన్న సాయిబాబా..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామలాదేవి పదవీ విరమణ అభినందన సభలో ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయిబాబా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో శ్యామలాదేవి 36 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఆమె చేసిన కృషిని కొనియాడుతూ సాయిబాబా ఆమెను ఘనంగా సన్మానించారు.అనంతరం ఉపాధ్యాయులందరూ సాయిబాబా ను శాలువా కప్పి సన్మానించి ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సరిత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా పిఆర్టియు అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ,ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య ,పి ఆర్ టి యు మండల అధ్యక్షులు హనుమంతు, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శివరాజు, నరహరి, రాంభూపాల్ రెడ్డి, మాణిక్యం, జె.శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వీణమ్మ, సయ్యద్, టియూపిఎస్ అధ్యక్షులు రామచందర్, ప్రధాన కార్యదర్శి మస్యంకొండ, శివ శంకర చారి, ఖాజాగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, మండలంలోని క్రియాశీల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు